**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 29 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00





## క్రాకర్స్ షాపులో అగ్ని ప్రమాదం



**మన వార్త** బొగ్గులకుంటలోని పరస్ ఫైర్‌వర్క్స్ దుకాణంలో ఆదివారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో పది ద్విచక్ర వాహనాలు దగ్ధమయ్యాయి. గౌలిగూడ నుంచి నాలుగు ఫైర్ ఇంజిన్లు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. క్రాకర్స్‌కు నిప్పు అంటుకుని భారీ శబ్దాలు రావడం, మంటలు ఎగిసిపడటంతో చుట్టు పక్కల ఉన్నవాళ్లు భయాందోళనతో పరుగులు తీశారు. దట్టమైన పొగతో అస్వస్థతకు గురైన ఇద్దరు మహిళలను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు బొగ్గులకుంట చౌరస్తా నుంచి కోఠి బ్యాంక్ స్ట్రీట్ వైపు ట్రాఫిక్‌ను మళ్లించారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూటా? లేక మానవ తప్పిదమా? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. దు కాణం పక్కన ఉన్న బిల్డింగ్‌కు కూడా మంటలు వ్యాపించాయి. పక్కనే ఉన్న తాజా టిఫిన్ సెంటర్‌కు సైతం మంటలు వ్యాపించాయి. గౌలిగూడ ఫైర్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలోని అగ్నిమాపక బృందం మంటలను ఆర్పింది. క్రాకర్స్ కొనుగులుదారుల వాహనాలు కూడా అగ్నికి ఆహుతి కావడం ఆందోళనకు కలిగిస్తోంది.

### నెల రోజుల పాటు అమల్లోకి 163 సెక్షన్

## సీపీ కీలక ఆదేశాలు




**మన వార్త** హైదరబాద్ లో కొన్నిరోజులుగా తరచుగా ధర్నాలు, రాస్తారోకోల వంటి అనేక ఘటనలు జరుగుతున్నాయి. దీంతో హైదరబాద్ బ్రాండ్ ఇమేజ్ కు ఇది దెబ్బతీసేదిగా మారిందని సమాచారం. ఈ క్రమంలో హైదరాబాద్ లో నెల రోజుల పాటు భారత న్యాయ సంహిత చట్టంలోని 163 సెక్షన్ ను విధిస్తు సీపీ సీవీ ఆనంద్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలకు ఎలాంటి అనుమతి ఉండదు. అంతే కాకుండా.. ఒకే చోట నలుగురు కన్న ఎక్కువగా మంది గుమిగూడితే మాత్రం పోలీసులు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఇటివల హైదరబాద్ లో.. గ్రూప్ 1 అభ్యర్థుల రచ్చ, ఆ తర్వాత ముత్యాలమ్మ ఆలయం ఘటనలు పోలీసులకు చుక్కలు చూపించాయని చెప్పవచ్చు. అంతే కాకుండా.. తాజాగా, జన్వాడ్ రేవ్ పార్టీ ఘటన కూడా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ లా మారిపోయిందని చెప్పుకొవచ్చు. దీంతో నాయకులు సవాళ్లు , ప్రతి సవాళ్లు వేసుకుంటూ శాంతి భద్రతల సమస్యలు క్రియేట్ చేస్తున్నారని కూడా పోలీసులకు ఇంటెలిజెన్స్ నుంచి అనేక సూచనలు వచ్చాయి. మరోవైపు పాతబస్తీలో ఇటీవల మాజీద్ వర్సెస్ కాంగ్రెస్ నేత ఫిరోజ్ ఖాన్ ల గొడవ కూడా పెద్ద రచ్చకు దారితీసిందని చెప్పుకొవచ్చు. సీపీ సీవీ ఆనంద్ ఇద్దరికి ఇటీవల వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఎవరు కూడా ఈ నిబంధనలు ఉల్లంఘించకూడదని సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉ ండగా.. కొంత మంది కావాలని సోషల్ మీడియాలో నెల రోజుల పాటు కర్ఫ్యూ అంటూ కూడా పుకార్లు వ్యాప్తి చేస్తున్నారని సీపీ ఆనంద్ సీరియస్ అయ్యారు. ఇలాంటి పుకార్లు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ నెల రోజుల ఆదేశాలకు , దీపావళికి సంబంధంలేదని క్లారిటీ ఇచ్చారు. కొన్ని అల్లరి మూకలు సచివాలయం, సీఎం నివాసం, డీజీపీ కార్యాలయం, రాజ్ భవన్ల ముట్టడికి ప్లాన్ చేస్తున్నట్లు ఇంటెలిజెన్స్ తెలిపింది. అందుకే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఈ విధంగా నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. ఇది కర్ఫ్యూ కూడా కాదు. కొందరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ క్లారిటీ ఇస్తు ట్వీట్ చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### హైదరాబాద్ వీకెండ్ సంతలో..

## మోమోస్ తిని మహిళ మృతి




**మన వార్త** హైదరాబాద్ బస్తీల్లో సంతలు కామన్ అయిపోయాయి.. వారంలో ఒక రోజు.. ఆయా కాలనీల్లో సంతలు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మకాలు కూడా జోరుగా సాగుతున్నాయి. ధరలు కూడా తక్కువగా ఉంటున్నాయనే ఉద్దేశంతో.. జనం కూడా బాగానే కొనుగోలు చేస్తున్నారు. మొన్నటి వరకు ఈ సంతల్లో కేవలం కూరగాయలు మాత్రమే ఉండేవి.. ఇప్పుడు లేటెస్ట్?గా తిను బండారాలు వచ్చాయి. హైదరాబాద్ సిటీలోని బంజారాహిల్స్ నందినగర్.. సింగాడికుంటలో వీకెండ్ ఏర్పాటు చేసిన సంత విషాదంగా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. బంజారాహిల్స్?లోని నందినగర్?లో విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. మోమోస్ తిని మహిళ మృతి చెందిన ఘటన కలకలం రేపింది. వారం వారం జరిగే సంతలో ఏర్పాటు చేసిన మోమోస్ కౌంటర్ వద్ద మోమోస్ తిని ఒక మహిళ తీవ్ర అస్వస్థతకు లోనై చికిత్స పొందుతూ చనిపోయింది. మృతి చెందిన మహిళను సింగాడికుంటకు చెందిన 29 ఏళ్ల మహిళ రేష్మగా గుర్తించారు. ఈమెకు ముగ్గురు సంతనం. మోమోస్ తిని ఫుడ్ పాయిజన్ కావడంతో బంజారాహిల్స్ నంది నగర్?లో 20 మందికి పైగా అస్వస్థతకు లోనవడం స్థానికంగా కలకలం రేపింది. వివిధ ఆసుపత్రుల్లో బాధితులు చికిత్సలు పొందుతున్నారు. బాధితులు మరింత మంది పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఉదంతంపై బంజారాహిల్స్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంది నగర్, సింగాడి బస్తి, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతల్లో మోమోస్ విక్రయించారు. సింగాడ కుంట బస్తీకి చెందిన రేష్మ బేగంతో(31) పాటు ఆమె పిల్లలు మోమోస్ తిన్నారు. వీరితో పాటు ఆయా బస్తీల్లోని దాదాపు 50 మందికి పైగా వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలోనే వీరంతా బంజారా హిల్స్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో ఉన్న పలు ఆసుపత్రులలో చేరారు. వీరిలో కొందరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. దాదాపు పది మందికి పైగా మైనర్లు ఉన్నారు. సింగారకుంట బస్తికి చెందిన రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందింది. పవన్ కుమార్, అతని తల్లి ఇద్దరూ ఆస్పత్రిలో ఉన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరినీ బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మోమోస్ తో పాటు వాటిలోకి ఇచ్చే మయోనీజ్, మిర్చి చట్నీల కారణంగా ఈ సమస్య ఏర్పడి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు.

### కొత్తగా నిర్మిస్తున్న భవనంలో విద్యుత్ షాక్

## తగిలి వ్యక్తి మృతి




**మన వార్త** హైదరాబాద్ లోని మియాపూర్ లో దారుణం చోటు చేసుకుంది.. విద్యుత్ షాక్ తగిలి భవనంపై నుండి కిందపడి ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. సోమవారం చోటు చేసుకుంది ఈ ఘటన. కొత్తగా నిర్మిస్తున్న భవనంలో క్రేన్ ఆపరేట్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మూడో అంతస్తు పైనుండి కిందపడి వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉ న్నాయి. కూకట్ పల్లి జగద్గిరిగుట్టలో నివాసం ఉంటు క్రేన్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు 45 ఏళ్ళ యాదగిరి. క్రేన్ ఆపరేట్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగలటంతో తీవ్ర రక్తస్రావంతో అక్కడిక్కడే మృతి చెందాడు యాదగిరి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు స్థానికులు. ఘటన స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించారు పోలీసులు. స్థానికుల ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ

## ప్రాణాలు కోల్పోతున్న వైనం



సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం యువకులు సాహసాలు చేస్తున్నారు. ప్రమాదకరంగా రీల్స్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి తరహా సంఘటన వెలుగులోకి వచ్చింది. రైలు పట్టాల వద్ద రీల్ చేసేందుకు కొందరు యువకులు ప్రయత్నించారు. అయితే వేగంగా వచ్చిన రైలు ఒక యువకుడ్ని ఢీకొట్టింది. ఈ భయానక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లోని రంగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. షింగిమారి రైల్వే బ్రిడ్జి వద్ద టిక్‌టాక్ వీడియో రికార్డ్ చేసేందుకు కొందరు అబ్బాయిలు ప్రయత్నించారు. రైలు రావడాన్ని గమనించి పట్టాల వద్ద చాలా దగ్గరగా వారు ఉన్నారు. ఇంతలో వేగంగా వచ్చిన రైలు ఒక యువకుడ్ని ఢీకొట్టింది. అయితే అదృష్టవశాత్తు తీవ్రంగా గాయపడిన ఆ అబ్బాయి ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. కాగా, ఒక యువకుడి మొబైల్ ఫోన్‌లో రికార్డైన ఈ భయానక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నెటిజన్లు ఘాటుగా స్పందించారు. యువకుల నిర్లక్ష్యంపై కొందరు మండిపడ్డారు. ఇలాంటివి చేయవద్దని మరికొందరు సూచించారు. రీల్స్ కోసం ఇలా ఎందుకు ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారో అర్థం కావడం లేదని ఒకరు ప్రశ్నించారు. సెల్ఫీలు, రీల్స్ కంటే ప్రాణాలు ఎంతో విలువైనవని మరొకరు పేర్కొన్నారు.

## షాపూర్ నగర్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిరు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్, 28, (మన వార్త), ప్రతినిధి బబికాంత్**

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ అడ్డమీది కార్మికులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా, బిపి, షుగర్, కిడ్నీ, లివర్, లాంటి పదహారు రకాల చికిత్స పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు రవిసింగ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడుకి హెల్త్ కార్డ్స్ చేయించడం జరిగింది.అలాగే ఆరు నెలలకు ఒకసారి చెక్ చేయించుకోవాలని ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని బీపీ, షుగర్, ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ప్రతి ఒక్క కార్మికుడు ఆరోగ్యంగా ఉండాలని ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం పెట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రెటరీలు, కోశాధికారులు, ఆర్గనైజర్స్, అడ్వైజర్స్, మరియు కమిటీ సభ్యులు, మహిళలు, వృద్ధురాలు, వితంతువులు, వికలాంగులు, అదేవిధంగా అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొనడం జరిగిందని అలాగే నిత్యం కార్మికులతోనే ఉంటూ భవన నిర్మాణ కార్మికులు ఏలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు.ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొన్న లేబర్ ఆఫీస్ డాక్టర్లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## టీపీసీసీ సభ్యుడు జెబీ శౌరి గారి నీ పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గుండెకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు శ్రీ జేబీ శౌరి గారి నీ పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని వాకబ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్.వనమా రాఘవ వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, కాంట్రాక్టర్ కోటేశ్వర్ రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల నాగబాబు, వార్డు నెంబర్ ఖలీల్, మద్దెల సుధీర్, బొమ్మిడి రమాకాంత్, పల్లపు సాగర్, బొందుగుల శ్రీధర్, జానీ,కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, గోవిందు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ సీఐ సైదాను కలిసిన ఆర్యవైశ్య నాయకులు



**గజ్వేల్ అక్టోబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల కమిటీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కమిటీ సభ్యులు సోమవారం గజ్వేల్ సిఐ సైదాను గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, సీనియర్ ఆర్యవైశ్యులు సిద్ది బిక్షపతి , నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య మారుమామల ఓంకార్, గోలి సంతోష్ ,రావికంటి చంద్రశేఖర్, మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ గజ్వేల్ ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయమని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహాసభ సభ్యులకు అభినందనలు తెలిపి సేవలను మరింత విస్తృతం చేసి పలువురికి ఆదర్శంగా నిలవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అయిత సత్యనారాయణ, మెట్ రాములు, నేతి గౌరీ శంకర్, గంగిశెట్టి వెంకటేశం, కొమురవెల్లి రమేష్, కొండపాక శ్రీనివాస్, కొమరవెల్లి సంపత్, సిరిపురం సత్యనారాయణ, సిద్ధిరాములు, తేరాల రాజు, కైలాస ప్రశాంత్, ఉమేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండలం నాయకులు కత్తి ఎంకన్న కృష్ణ తండ్రి అకాల మరణం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం సుజాతనగర్ గ్రామపంచాయతీ సిపిఐ మండల నాయకులు కత్తి వెంకన్న కృష్ణ తండ్రి అకాల మరణం చెందిన వార్త తెలుసుకొని అర్జున్ వాడ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిలిచేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల కోసం వెంకన్న పోరాట తత్వం పట్టుదలతో పని చేసే నాయకుడు అని చెప్పారు రాఘవ గారితో పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ కొత్త వెంకటేశ్వర్లు హరీష్ ఖాన్ సుజాతనగర్ మండల రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్దమ్మల నరేంద్ర కుమార్ కనుకుంట్ల నిర్మల కత్తి బాలకృష్ణ మోసిన శ్రీకాంత్ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు విద్యార్థుల ధర్నా

**జహీరాబాద్, అక్టోబర్ 28 (మన వార్త):** విద్యార్థుల స్కాలర్షిప్పు డబ్బులను వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు ధర్నా చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ విద్యార్థులు తమకు చెల్లించాల్సిన స్కాలర్షిప్పు డబ్బులను విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేశారు. స్కాలర్షిప్పుల డబ్బుల విడుదల కొరకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తాళం ఉండడంతో, ఎమ్మెల్యే రావాలి రావాలి అని విద్యార్థులు నినదించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ జహీరాబాద్ కన్వీనర్ వచ్చి, విద్యార్థుల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతానని విద్యార్థులు ఇచ్చిన మెమొరాండం ను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు హరీష్, కార్యదర్శి విష్ణు, నాయకులు పవన్, రాకేష్, భగత్, విజయ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ చెయ్యాలనే ప్రతిపాదన ఉపసమరించుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 28 (మన వార్తా ప్రతినిధి )**

సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం చింతలపూడి సత్యం భవన్ లో కామ్రేడ్ బచ్చలకూర శ్రీనివాస్ అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ ప్రతిపాదన చేసిందని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ వేలాది మంది వ్యవసాయ కూలీల ప్రాంతమని అర్బన్ ప్రాంతంగా ఇంకా అభివృద్ధి చెందలేదని ఇప్పటికే సుజాతనగర్లు పెరిగిన రేట్లతో భూముల ధరలు చుక్కలు అంటుతున్నాయని కొద్ది మంది అభివృద్ధిగా ఈ ఒక్క కార్పొరేషను తీసుకొస్తున్నారని సుజాతనగర్ ఉమ్మడి మండలం మొత్తం కూడా సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ మొత్తం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు కలిగిన ప్రాంతంగా ఉందని పేపరు మీద లెక్కలకే పై మెరుగులకే మండల కేంద్రం కొంత మేరకే ఆస్థాయి ఉందని సుజాతనగర్ మండల కేంద్రం ఇంకా గ్రామీణ ప్రాంతమైన సుమారు 1000 మంది కూలీలు మండల కేంద్రంలో అనుకొని ఉన్నారని ఎవరి ప్రయోజనాలను ఆశించి ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం ఈ యొక్క కార్పొరేషను ప్రతిపాదన తీసుకొస్తున్నారని ఈ యొక్క ప్రతిపాదన కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోకపోతే సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ ప్రజలను అఖిలపక్ష నాయకుల్లో కలుపుకొని వ్యవసాయ కూలీలను రైతులను అంది వర్గాల ప్రజలను కుల సంఘాలను అన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతం అని కచ్చితంగా కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్య కాట్రాల తిరుపతిరావు కొండ కృష్ణ నల్లగొపు పుల్లయ్య బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



**-జిల్లా కేంద్రంలో ఉత్సాహభరితంగా కొనసాగిన 2కె రన్..**
**-ఉత్సాహకంగా పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు,వాకర్స్...**

**వేములవాడ, అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్ నుండి గాంధీ,అంబేద్కర్ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం వివిధ కార్యక్రమాలు చెపడుతున్నామని,అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని, ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.ప్రతీ ఒక్కరి ఆరోగ్య రక్షణకు వ్యాయామం చేయడం ముఖ్యమని,మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉండడానికి వాకింగ్,వ్యాయామం,యోగ ప్రతి నిత్యం చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 2కె రన్ లో ప్రజలు, విద్యార్థులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు.2కె రన్ లో అందరితో పాటుగా పాల్గొని పూర్తి చేసిన ఇద్దరు మహిళలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి అందరూ ఆదర్శంగా తీసుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అధనవు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు కృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, పాలిటెక్నిక్ ,జె ఎన్ టి హెచ్ యు, కాలేజ్ విద్యార్థులు, పట్టణ యువత ,వాకర్స్ పాల్గొన్నారు.

## రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు




**-మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే జైలు శిక్ష**
**-మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు తప్పవు**

**గజ్వేల్ అక్టోబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, అందుకు భిన్నంగా వాహనాలు నడిపిస్తే చర్యలు తప్పవని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి హెచ్చరించారు. సోమవారం క్షీరసాగర్ హంస మెడికల్ కళాశాల, పరిశోధన కేంద్ర%శీ% ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలు నడిపిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు కఠిన తరం చేస్తుండగా, తనిఖీలకు సహకరించి జాగ్రత్తలతో కూడిన ప్రయాణం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ వాహనాలు నడిపే వ్యక్తులు బెల్ట్ బిగించుకోవాలని సూచించారు. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్, పొల్యూషన్ తదితర సర్టిఫికెట్లు తప్పకుండా వెంట ఉంచుకోవాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, అతివేగంతో వాహనాలు నడపకుండా కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు వెంకటరమణారెడ్డి, జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది సాంబశివరావు, సత్యనారాయణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ల కమీషన్ పెంచాలని ధర్నా




**జహీరాబాద్, అక్టోబర్ 28 ( మన వార్త):** ఏజెంట్ల కమీషన్ పెంచాలని ఎల్ఐసి ఏజెంట్లు లియాఫీ ఆధ్వర్యంలో జహీరాబాద్ బ్రాంచ్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా లియాఫి జహీరాబాద్ అధ్యక్షులు విఠల్ గౌడ్ మాట్లాడుతూ గత 15 రోజులుగా తమ సమస్యల పరిష్కారానికి నిరసనలు తెలుపుతున్నామని, అయిన ఎల్ఐసి అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎల్ఐసి సంస్థ ప్రారంభించిన కాలం నాటి కమీషన్ కాకుండా, అంతకంటే తగ్గించి కమీషన్ ఇవ్వడం ఘోరమని అన్నారు. 1 లక్ష పాలసీని రెండు లక్షలకు పెంచడం వలన మారుమూల పేద ప్రజలు పాలసీలు చేయడానికి ముందుకు రారని అన్నారు. ఎల్ఐసి సంస్థను పెంచిపోషించింది ఏజెంట్లన్న విషయం మరిచిపోయి, వారి జీవితాలతో సంస్థ ఆడుకుంటుందని ఆరోపించారు. కార్యక్రమంలో మోగులయ్య, ప్రభు శంకర్, తేజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 71వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు...



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి అంతోని :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ గద్దర్ అభిమానుల సంఘాల ఆధ్వర్యంలో దళితరత్న గంపల రాజయ్య ఆధ్వర్యంలో 71 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం తరఫున జై భీమలు మరియు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సభా అధ్యక్షులు దళితరత్న జి.రాజయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న సిఎల్.కృష్ణ మాట్లాడుతూ ఆ యొక్క మహనీయులు చేసినటువంటి ఎన్నో సేవల గురించి గుర్తుచేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కోశాధికారి డప్పు ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఆర్.బాలరాజ్, ఎం.సురేష్, కే.పి.రామచందర్, ఎల్లమయ్య,నరసింహ, దళిత విమోచన శక్తి అధ్యక్షులు మూర్తి, శ్రీనివాస్,ఎం.రవి పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘలా సభ్యులకు మరియు కాలనీ పెద్దలకు హృదయపూర్వక ధన్య వాదాలు కృతజ్ఞతలు దళితరత్న గంపల. రాజయ్య, తెలిపారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం.అంబేద్కర్ నగర్ అల్వాల్ కోశాధికారి డప్పు ఆనంద్.

# జడ్చర్ల కి అదనపు పోలీస్ సిబ్బందిని ఇవ్వండి

**– డీజీపీని కలిసి కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల, అక్టోబర్ 28 . (మన వార్త ప్రతినిధి ):** జడ్చర్ల పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలు, లావాదేవీలను దృష్టి లో ఉంచుకొని అదనపు పోలీస్ సిబ్బందిని మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ ను కలిసి కోరారు.జడ్చర్ల పట్టణంలో ప్రస్తుతం స్థానిక స్థానికేతరుల జనాభా 1.25 లక్షల దాకా ఉండగా ప్రతిరోజూ 30 వేల మంది పట్టణానికి రాక పోకలు సాగిస్తున్నారని అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలం జనాభా కూడా లక్ష దాటిందన్నారు. జడ్చర్ల 44 వ నంబర్ జాతీయ రహదారి, 167 వ నంబర్ జాతీయ రహదారుల కూడలి గా ఉందని గుర్తు చేశారు. అలాగే రైల్వే ద్వారా పెద్ద సంఖ్యలో ఎగుమతి, దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే జడ్చర్ల లో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్ పై పని భారం పెరుగుతోందని, దీనివల్ల సమస్యలు పరిష్కరించడం లో ఇబ్బందులు పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి, వాహనాల రాకపోకలను నియంత్రించడానికి, ప్రజలకు మరింత మెరుగైన రక్షణ కల్పించడానికి అదనపు పోలీస్ సిబ్బంది కావాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. కాగా ఈ విషయం గురించి సానుకూలంగా స్పందించిన డీజీపీ జితేందర్ ఈ విషయం గా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

## ఇందిరా మహిళాశక్తి రుణంతో ఏర్పాటు చేసిన దుకాణం పరిశీలించిన అదనపు కలెక్టర్



**శంకరపట్నం,అక్టోబర్ 28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఇందిరా మహిళాశక్తి రుణంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాప్ ను సోమవారం అదనపు కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణపు యజమానురాలితో వ్యాపారంపై పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సుధాకర్, సీసీలు సంపత్, రాజు,లక్ష్మీనారాయణ,అజీమ్ మహిళా సంఘం నాయకురాలు సరోజన తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక..



**వేములవాడ, అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 50 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

## ఆర్కండ్ల వాగులో వడ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ కు తప్పిన ప్రమాదం



**శంకరపట్నం,అక్టోబర్ 28 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

వడ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ కు ప్రమాదం తప్పింది.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన ఊట్ల స్వామి దాసు అనే రైతు శంకరపట్నం మండలం కొత్తగట్టులోని ఓ మిల్లుకు ట్రాక్టర్ లో వడ్ల బస్తాలు తరలిస్తున్నాడు.ఈ క్రమంలో సోమవారం ఉదయం వడ్ల లోడుతో అర్కండ్ల వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వడ్ల బస్తాలు కింద కూలాయి, డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పింది.ఈ వాగులో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వం స్పందించి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని వీణవంక శంకరపట్నం మండలాల ప్రజలు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

**–మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...**



**శంకరపట్నం,అక్టోబర్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

బీఆర్ఎస్ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా సోమవారం మానకొండూర్ మండలంలోని ఊటూరు గ్రామ సందర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వార్డులు,కాలనీల్లో పర్యటిస్తూ గ్రామస్తులతో ముచ్చటించారు.రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీలను బలోపేతానికి పాటుపడక పోవడం వల్ల పంచాయతీల ప్రగతి కుంటుపడిందన్నారు. పదేళ్ల గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా నిద్రపోయిన గులాబీ నేతలు ఇప్పుడు సమస్యల గురించి వల్లవేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఊటూర్ స్కూల్ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నప్పటికీ తన దృష్టకి ఎందుకు తీసుకు రాలేదని ఆ గ్రామ పెద్దలను ప్రశ్నించారు.సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు ఒక్కసారైనా స్కూల్ రమ్మని పిలవలేదన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమకూర్చడం, భవిష్యత్ తరాల కోసం పాఠశాలలను అభివృద్ధి పర్చడమే కాకుండా వాటిని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాల్సన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్,పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్,పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి,పల్లె సత్యనారాయణ రెడ్డి, కనుకం సంపత్, దొమ్మాటి మల్లేష్,రామగిరి మల్లేష్,శివారెడ్డి, వి.శంకర్, కనుకుంట్ల నర్సయ్య,జంగ శ్రీధర్, కె.భూంరెడ్డి, ఎం.శంకర్, ఎం.శ్రీనివాస్, డి.రాజేశం, ఎం సదయ్య,కె.గణపతి, పి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు



**మహబూబ్ నగర్. అక్టోబర్ 28. (మన వార్త ప్రతినిధి ) :**

జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి మరియు ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్ నగర్ టౌన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఐదుగురు పట్టుబడి, శివధర్, 2%అ౧% జడ్జి ఒక్కరికీ 2000/-, ముగ్గురికి 3000/- రూపాయల చొప్పున మొత్తం 13000/- నగదు జరిమానా విధించగా మరొకరికి 2 రోజుల జైలు శిక్షా మరియు 2000/- నగదు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో దొరికిన వారి పై చర్యలు తీసుకునే క్రమంలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి మాట్లాడుతూ "మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువవుతాయి, ఇది వాహనదారులనే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుంది. అందుకే మేము ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు చేస్తున్నాము" అని ఆయన తెలిపారు.ఇలాంటి కేసుల్లో ముందుగా వాహనదారులను అవగాహన కల్పించేందుకు మరియు సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా పాటించడానికి సూచనలు చేస్తామనీ, కానీ నిబంధనలు ఉల్లంఘించినవారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజావాణికి ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాములు నాయక్



**మహబూబ్ నగర్. అక్టోబర్ 28. (మన వార్త ప్రతినిధి) :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలో ప్రజావాణికి బాధితులు క్యూ కట్టారు. ఈ ఫిర్యాదులో భాగంగా గొల్ల బండ తండా, గండీడ్ మండల భూసమస్యల పై తీన్మార్ మల్లన్న టీం దృష్టికి బాధితులు తీసుకురాగా బాధితుల పక్షాన తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాముల్ నాయక్ వారి కి అండగా నిలబడి కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి వారి సమస్యలును విన్నవించారు. కలెక్టర్ స్పందించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులు ఆదేశించారు.ముఖ్యంగా ఈ ప్రజావాణిలో భూ సమస్యలు,అక్రమ నిర్మాణాలు, డబుల్ బెడ్ రూమ్ ,సీనియర్ సిటిజన్స్, పింఛన్లు, రెవెన్యూ, కుటుంబ ఫిర్యాదులు, తదితర ఫిర్యాదులు కలెక్టర్, అధికార యంత్రాంగం స్వీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

**–గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 18 ఫిర్యాదులు స్వీకరణ..**



**వేములవాడ, అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# గంభీరావుపేట మండల పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు ప్రారంభం

**గంభీరావుపేట అక్టోబర్ 28 మన వార్త ప్రతినిధి**



ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో జగదాంబ తండా దేశాయి పేట మరియు గంభీరావుపేట గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏ ఎం సి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి మరియు వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు,ఈ సందర్భంగా చేర్మన్ విజయ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఏర్పాటు చేయడమే కాకుండా సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా తూకం విషయంలో ఏ గ్రేడ్ ధాన్యానికి 40 కిలోలు వడ్లకు గాను 600 గ్రాముల సంచి తూకం మొత్తంగా ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు తూకం వేయబడును అని వారన్నారు,రైతులను మోసాలు చేయడానికి దళారులు అతి తక్కువ ధరలకు వడ్లను కొనుగోలు చేస్తూ రైతులకు మాయ మాటలు చెప్పి మోసాలు చేయడానికి అటు దళారులు మరియు గిట్టని పార్టీల అనేక ప్రయత్నాలు చేస్తా ఉన్నారు అంటు మండిపడ్డారు,అలాంటి మాటలను విని ఏ ఒక్క రైతు మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం సూచిస్తుంది, వడ్ల కొనుగోలు సెంటర్లలో రైతులకు కావలసిన అన్ని సదుపాయాలను సమకూర్చామని చైర్మన్ రైతులకు భరోసా కల్పించారు, పండించిన ధాన్యాన్ని ప్రతి చివరి వడ్ల గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా వారన్నారు.నూతనంగా నియామకం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి , శాలువాతో సన్మానం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్లు బాల్ రెడ్డి ప్రభాకర్ విఠల్ సత్యం రాజనర్సు అజాం మరియు పాక్స్ సొసైటీ డైరెక్టర్లు రాజ్వీర్ అంజిరెడ్డి ఎల్లవ్వ, భీమ్లా నాయక్, సీఈవో రాజిరెడ్డి సెంటర్ ఇంచార్జ్ ప్రవీణ్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గౌరిశంకర్, పర్శరాములు, లచ్చయ్య బాలయ్య మహేష్ నాంపల్లి ,రాజు గౌడ్, దన్ రాజ్, బాల్య నాయక్, బలరాం రెడ్డి లాల్యా నాయక్. భాస్కర్ మోహన్ , లక్ష్మణ్ పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి, గోపాల్ మహేందర్ అరుణ్ దేవయ్య ప్రభాకర్ కిషన్ శ్రీనివాస్, మరియు రైతులు హమాలీలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పై కలెక్టర్ కు పిర్యాదు

**హసన్ పర్తిఅక్టోబర్28(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)** :హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు పిర్యాదు చేశారు.ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత ఇంటి నిర్మాణ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించుకున్నారని, కూలీలు జాబ్ కార్డులు అడిగితే వారిని అసభ్యంగా దుర్భాషలాడుతున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు.హరితహారం మొక్కలను కాపాడడంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించారని తెలిపారు.ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పులను గత నెలలో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించినా అతనిపై సంబందిత మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.గత నెలలో జరిగిన గ్రామసభ ఎలాంటి చాటింపు లేకుండా గ్రామస్తులు లేకుండానే,గుట్టు చప్పుడు కాకుండా కేవలం అధికారులు మాత్రమే గ్రామసభ నిర్వహించారని పేర్కొన్నారు.అవినీతి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను సంబందిత మండల అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పిర్యాదు చేశారు.

# అయిత సత్యనారాయణ సేవలు అభినందనీయం



**– మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**గజ్వేల్ అక్టోబర్ 28(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ ఇటీవల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య నాయకుడు అయిత సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న అయిత సత్యనారాయణ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలియజేయడం జరిగిందని అయిత సత్యనారాయణ వ్యాపారంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రతి ఒక్కరికి కష్టసుఖాల్లో నేను ఉన్న అంటూ సహాయ సహకారాలు అందిస్తూ, గతంలో కరోనా క్లిష్ట సమయంలో పోలీస్ స్టేషన్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సమయంలో ప్రతిరోజు తన సేవలను కొనసాగించి ఒక మంచి గుర్తింపు తెచ్చుకున్నారని ప్రతి అన్నదాన కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న అయిత సత్యనారాయణ అభినందనీయుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.బి ప్రభాకర్, సీనియర్ నాయకులు బుక్క శ్రీనివాస్, కాంగ్రెస్ యువ నాయకులు ఉప్పల ప్రవీణ్, గాడి పల్లి శ్రీనివాస్, గాడి పల్లి బలరాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి




**-ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని...**

**వేములవాడ అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, టీ. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, చందు, సురేష్, నరేష్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# భవిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు నైటీల పంపిణీ




**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**వేములవాడ అక్టోబర్ 28 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యుల బృందం అన్నదానం సేవాకార్యక్రమాలే కాకుండా వృద్ధాశ్రమంలో వృద్ధులకు మన వంతు ఏదైనా సహకారం అందించాలి అన్న ఉద్దేశ్యంతో కరీంనగర్ భవిత వృద్ధాశ్రమం సందర్శించి వృద్ధులతో మాట్లాడి మీకు అందరికీ చీరలు అందిస్తాం అని అనగానే అక్కడి వృద్ధులు మాకు చీరలు కట్టుకోవడం ఇబ్బంది అవుతుంది వీలైతే నైటీలు అందించండి అని కోరడంతో ట్రస్టు సభ్యులు వైజాక్ వాస్తవ్యులు కోడిమ్యాల వెంకటరాములు లత దంపతులను సంప్రదించగా వారు వెంటనే స్పందించి అందించిన సాయంతో కరీంనగర్ భవిత వృద్ధాశ్రమంలో 48 మంది వృద్ధులు ఉండగా 8 మందికి చీరలు, 40మంది వృద్ధ మహిళలకు నైటీలు అందించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

# జననేత పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు



**(బూర్గంపాడు /మనవార్త,28, అక్టోబర్,24.)**

బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామ చౌరస్తాలో జననేత పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శీనన్న మాటే శాసనం, ప్రభుత్వాలు కుల్చాలన్న, కొత్త ప్రభుత్వాలు నిర్మించాలన్న అది ఆయనకే సాధ్యం. నేడు ఆయన జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు శీనన్న అభిమానులు పలు గ్రామాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, మరికొందరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు ఫలాలు అందించి రోగులను పరామర్శించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీనన్న చిత్రపటానికి పాలాభిషేకం మరియు కేక్ కట్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బట్టా విజయ్ గాంధీ, కైపు లక్ష్మినారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు వీరారెడ్డి, సోము ఆదిరెడ్డి,తదితర గ్రామస్తులు పాల్గొని జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చుంచు వెంకటయ్యకి ఘన నివాళులు



**హసన్ పర్తి అక్టోబర్ 27(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట కు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య ఇటివల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం దశ దినకర్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు, మరియు పలువురు హాజరై వెంకటయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆతని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మాలల మహా పాదయాత్ర సన్నద్ధ సమావేశం మరియు వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**శంకరపట్నం,అక్టోబర్ 28(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కత్తెరమళ్ళ కృష్ణస్వామి ఆధ్వర్యంలో సోమవారం మాలల మహాపాదయాత్ర వాల్ పోస్టర్ కరపత్రాలను శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా మాలమహానాడు నాయకులు ఆవిష్కరించారు.

జాతీయ మలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈనెల 25వ తారీకు భద్రాచలంలో చేపట్టిన మాలల మహాపాదయాత్ర,నవంబరు 9వ తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రవేశించు పాదయాత్ర కోసం సన్నద్ధ సమావేశం వాల్ పోస్టర్ కరపత్రాల ఆవిష్కరన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ఆంజయ్య హాజరై మాట్లాడుతూ.. ఈనెల 25వ తారీకు భద్రాచలంలో ప్రారంభమైన మాలల మహాపాదయాత్ర వచ్చే నెల 9వ తేదీ రోజు శంకరపట్నం మండల కేంద్రంలోకి ప్రవేశించడం జరుగుతుందని మహా పాదయాత్రను భారీ జన సమీకరణతో యాత్ర సాగాలని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ కు మద్దతు తెలపాలని ప్రధానంగా పాదయాత్రలో పాల్గొనే భాద్యులకు రూట్ మ్యాప్ మరియు తాగునీటి,వసతి భోజన వసతి గురించి చర్చించి వారికి ఎలాంటి ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.కమిటీ బాధ్యత వహిస్తూ పాదయాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చేసేలా కృషి చేయాలని కోరారు.అలాగే ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున మాలలు హాజరు కావాలని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య,వెన్న రాజు,యాత్ర షెడ్యూల్ రూట్ మ్యాప్ అండ్ మోబిలేషన్ కన్వీనర్ ఎలుక ఆంజనేయులు,రూట్ ఫుడ్ కన్వీనర్ మేడి మహేష్, జిల్లా ప్రింట్ మీడియా %డ% ఎలక్ట్రానిక్ మీడియా ఇంచార్జ్ దామెర సత్యం,మండల నాయకులు గరిగే ప్రభాకర్,బక్కి రాజనర్సు,బక్కిఅశోక్, కాపర్తి మురళీమోహన్,బూర్తుల శ్రీనివాస్,బక్కి ప్రసుధీప్, మాచమల్ల మధు, బోడ రాజ్ కుమార్,సందీప్ తధితరులు పల్గొన్నారు.

# గోవు యొక్క ప్రముఖ్యత వివరించిన విద్యావేత్త..



**వేములవాడ అక్టోబర్ 28 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

శ్రీరాజరాజేశ్వర సంస్కృత కళాశాలాలో రాజన్న సిరిసిల్ల చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక విద్య వేత్త గోగురి నరేందర్ రెడ్డి భారత దేశంలో గోవు యొక్క ప్రయోజనాలు గురించి సంస్కృత కళాశాలలో విద్యార్థలకు అవగాహన కల్పించారు గోవు యొక్క పాల గురించి ప్రత్యేకంగా తెలిపారు పాలలో పెరుగులో నెయ్యిలో మూత్రంలో రకరకాల ఔషధ గుణం కలిగి ఉన్నవి అవి వాడడం వలన మానవుల శరీరం రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని గోవును భారత దేశంలో దేవతగా కొలుస్తారని గోవును గోమాతగా అంటాము అని దేవతలాగా పూజిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా ఆవుల మల్లారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ ఉపన్యాసకులు చందా ప్రకాష్ భక్తార్ అనిత డాక్టర్ తిరుపతి భక్తర్ రామకృష్ణ గౌడ్ అధ్యాపకులు నాగజ్యోతి నాగరాజు శ్రీకాంత్ శర్మ రవి శ్రీలత సుమలత సిహెచ్ తిరుపతి, ఏం శిరీష తదితరులు శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు నల్లబ్యాడ్జీలతో నిరశన..




**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):** ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల యూనియన్ పిలుపు మేరకు హుజురాబాద్ బ్రాంచ్ జమ్మికుంట స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు ఎల్ఐసి ఏజెంట్లు నల్లబ్యాడ్జీలతో శాంతియుతంగా నిరశన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 1956 వ,సంవత్సరం నుండి కండిషన్ ప్రకారం ఏజెంట్లకు 35 శాతం కమిషన్ ను 40 శాతానికి పెంచాలని అడిగే క్రమంలో 27 శాతానికి కుదించారని, ఒక సామాన్య పాలసీదారుడుకి ఒక సంవత్సరమునకు ఒక లక్ష రూపాయలుగా ఉన్న పాలసీని రెండు లక్షల రూపాయలుగా సామాన్య ప్రజలపై భారం పెంచి ఉన్నత శ్రేణులకు మాత్రమే అవకాశం గా పాలసీ మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలసీదారుల అర్హత వయస్సు 55 సంవత్సరాలు., దీనివలన భారతదేశంలో కోట్ల మంది జనాభా 55 సంవత్సరంల లోపు ఉన్నవారు పాలసీలకు దూరమవుతున్నారని, ఎల్ఐసి పాలసీదారుల పెంపుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని, ఢిల్లీలో మంతనాలు జరపటానికి వెళ్లిన ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్ల డిమాండ్లను అంగీకరించాలని కోరారు. లేనిపక్షంలో భారత దేశంలో ఉన్న 14 లక్షల ఎల్ఐసి ఏజెంట్లు ఏకమై అవసరమైతే ఆల్ ఇండియా ఎల్ఐసి నాయకుల పిలుపు మేరకు, పార్లమెంటు ముట్టడికైనా సిద్ధంగా తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర – దళారులకు అమ్మి రైతులుమోసపోవద్దు



**బచ్చన్నపేట మండలం అక్టోబర్ 28 (మన వార్త)** చివరి గింజవరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ,వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగులశ్వేతా వెంకన్న అన్నారు. బచ్చన్నపేట మండలలో సాల్వపూర్ గ్రామము లో వరి ధాన్యము కొనుగోలు కేంద్రం ను మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో రైతన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఏ గ్రేడ్ వ డ్లకు 2320, బి గ్రేడ్ వడ్లకు 2300, సన్నా వడ్లకు బోనస్ తో 2800 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిందని వడ్లను రైతులు కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధరను పొందాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమములో సి సి నర్సింహులు,దీపిక గ్రామ సంఘము అధ్యక్షురాలు కవిత వి.ఓ ఓ బి సభ్యులుకొనుగోలు కమిటీ సభ్యులుపద్మ ,నవణిత, లక్ష్మీ,ధనలక్ష్మి ,సోని,రేణుక, హమాలి సంఘము అధ్యక్షుడు మల్లెశము ,భాగ్య కిశరీ లక్ష్మీ బాగులు ,వెంకట్లక్ష్మీ, బత్రిని భిక్షపతి ,బతిని వెంకటేష్ ,నదిగొట్టు శ్రీకాంత్, ఆంజనేయులు కుమార్, చంద్రయ్య ,మహేష్ ,శ్రీధర్, హరిబాబు, భిక్షపతి రాజు ,వెంకటేష్ కొండయ్య, మల్లేశం,తిరుపతి రెడ్డి, బల్దే రాజేశం, జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమ్ రాజ్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు చోరీ..



**జమ్మికుంట, అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):** పించిన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వృద్ధురాలి వద్దనుండి గుర్తుతెలియని వ్యక్తి బంగారు గొలుసు చోరీ చేసినట్లు సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట పట్టానికి చెందిన సుదం చంద్రకళ సోమవారం 11 గంటల సమయంలో బొమ్మల గుడి శివాలయంకు వెళ్తుండగా సురక్ష ఆస్పత్రి దగ్గర ఒక గుర్తుతెలియని వ్యక్తి వృద్ధురాలి తో మాటామాటా కలిపి పించను కొరకు ఫోటో తీసుకోవాలని లేకుంటే పంచిన్ రద్దైతది ఈరోజు ఆఖరి రోజు అని చెప్పి ఫోటో తీసుకునే క్రమంలో మెడలో బంగారం ఉండకూడదని అట్టి గొలుసును అతను తీసుకొని ఫోటో తీసుకొని పది నిమిషాలు ఇక్కడే కూర్చొ అని చెప్పి అతను వెళ్ళిపోయాడని పది నిమిషాల తర్వాత ఆవ్యక్తి రాకపోవడంతో మోసపోయామని చంద్రకళ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ప్రైవేట్ టీచర్ల కు ఘనంగా సన్మానం..



**జమ్మికుంట,అక్టోబర్28 ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో జమ్మికుంట లోని పలు ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేసి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికైన మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి, తాటిపాముల వేణు గోపాల్ లను తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మాజీ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా టిపిటిఎల్ఏ లో ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్ లు తనకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ ఉద్యోగులుగా పని పనిచేస్తున్నామని చింతించకుండా కష్టపడి రాబోయే ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుక్కభాస్కర్,జగన్,విజయ్,రహమాన్,అంజిబాబు,రాజేందర్, శ్రీనివాస్,రాజశేఖర్, కిషన్,వంశీ,మహేష్, స్వర్ణలత, పద్మ, సంగీత,శారదా ప్రైవేటు లెక్చరర్లు టీచర్లు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పై కలెక్టర్ కు పిర్యాదు

**హసన్ పర్తిఅక్టోబర్28(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)** :హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత ఇంటి నిర్మాణ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించుకున్నారని, కూలీలు జాబ్ కార్డులు అడిగితే వారిని అసభ్యంగా దుర్భాషలాడుతున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. హరితహారం మొక్కలను కాపాడడంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పులను గత నెలలో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించినా అతనిపై సంబందిత మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామసభ ఎలాంటి చాటింపు లేకుండా గ్రామస్తులు లేకుండానే,గుట్టు చప్పుదు కాకుండా కేవలం అధికారులు మాత్రమే గ్రామసభ నిర్వహించారని పేర్కొన్నారు. అవినీతి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను సంబందిత మండల అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పిర్యాదు చేశారు.

## అరిగోస పడుతున్న రైతన్నలు..



**జమ్మికుంట, అక్టోబర్ 28(మన వార్త ప్రతినిధి):** ధాన్య రైతుల పరిస్థితి దయనీయంగా మారింది ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు ప్రభుత్వం నిర్లక్ష్యం రైతులను నిండా ముంచుతోంది. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధాన్యం కోతలు జోరు అందుకున్నా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఒక వైపు వాతావరణంలో మార్పు మరోవైపు కొనుగోలు కేంద్రాలు లేకపోవడం ఇంకొవైపు మిల్లర్ల దోపిడితో రైతులు గడ్డు పరిస్థితిలో ఎదుర్కొంటున్నారు. మార్కెట్ యార్డులో, రొడ్డులపై పేరుకుపోతున్న ధాన్యం కుప్పలు. రైతులు మాట్లాడుతూ జమ్మికుంట మండల కేంద్రంలో ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో కోసిన ధాన్యాన్ని ఎక్కడ ఆరబెట్టాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయనీయ పరిస్థితిలో రోడ్ల పైన ధాన్యాన్ని ఆరబోస్తూ వర్షాల బయంతో ధాన్యాన్ని కుప్ప చేస్తూ అరోబోస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం గత్యంతరం లేక తక్కువ ధరకు మిల్లర్లకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో టి ఆర్ ఎస్ ప్రభుత్వం దాన్యం కోతలు ప్రారంభంలోనే ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బంది లేకుండా చేసిందని తెలిపారు. ప్రభుత్వం త్వరగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు , తరుగు,కటింగ్ లు లేకుండా కొనుగోలు చేసి, బొనస్ కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## టపాసులు అమ్మే వ్యాపారులు తగు జాగ్రత్తలు పాటించాలి...



**– అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి.**

**జమ్మికుంట అక్టోబర్ 28( మన వార్త ప్రతినిధి):** దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు అమ్మకాలు జోరుగా సాగడం ఆనవాయితీ. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బాణాసంచ దుకాణాల యజమానులకు అగ్నిమాపక శాఖ అధికారి గోపాల్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఇప్పటివరకు 16 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా బాణసంచా (పటాసులు) విక్రయిస్తే వాటిని జప్తు చేసి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే డిగ్రీ కళాశాల కళాశాల మైదానంలో దుకాణాలు కేటాయించబడిన వారు తమ తమ దుకాణాల వద్ద కచ్చితంగా నీటి డ్రంబులు , కొద్దిపాటి ఇసుక ఉండే విధంగా చూసుకోవాలని, ప్రతి రెండు షాపుల మధ్యల 10 ఫిట్ల దూరం ఉండాలని సూచించారు. బాణసంచ విక్రయానికి షాపులు కేటాయించబడిన యజమానులు నిబంధనలు పాటించకుంటే వారి కేటాయించిన అనుమతిని రద్దుచేసి, సామాగ్రిని స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.

## నేడు మహమ్మదాబాద్ మండలానికి ఎమ్మెల్యే రాక



**–పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలు చేయనున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...**

**మహమ్మదాబాద్ అక్టోబర్ 28 (మన వార్త ప్రతినిధి) :** మహమ్మదాబాద్: నేడు మహమ్మదాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు పలు శంకుస్థాపన కార్యక్రమాల కార్యక్రమాలకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి రానున్నట్లు మహమ్మ దాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.ఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10:30 గంటలకుమహమ్మదాబాద్ మండలంలోని ఎల్కి చెరువు తాండలోనూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం 11:30 గంటలకు అన్నారెడ్డి పల్లిలో %=ఒదీ% వంతెనప్రారంభోత్సవం మరియు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారు అలాగేమధ్యాహ్నం 12:30 గంటలకుమహమ్మదాబాద్ మండలంలోని చిన్నయ్య పల్లి నుండిమంగంపేట తండా బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన..మధ్యాహ్నం 1:00 గంటలకుకొలింపల్లి నుండి బాపన్ కుంట తాండ వరకుబీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన వెంకటరెడ్డి పల్లి లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నారని మండలంలోని నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

## గత పది సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజాధనం ఖర్చు లెక్క తీస్తాం- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ...




**–రాజ్యాంగం పొందువరిచిన నియమాలకు అనుకూలంగా పాత్ర పోషిస్తాం...**

**మహబూబ్నగర్. అక్టోబర్ 28. (మన వార్తా ప్రతినిధి)** చైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజాపద్దుల కమిటీ సమావేశాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే దురుద్దేశం తోనే %ూా.ూా.జ% సమావేశాన్ని బహిష్కరించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి సిఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకౌంటెంట్ జర్నల్ చాలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలిపారని, గత పది సంవత్సరాలుగా ఎన్నో అంశాలను పెండింగ్ లో ఉంచారని, గతంలో %ూా.ూా.జ% చైర్మన్ ను ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వకుండా, %ూా.ూా.జ% కి సంబంధించిన ఏ ముఖ్యమైన అంశాల మీద చర్చ జరగలేదని ఇప్పుడు మా దృష్టికి తెచ్చారని ఆయన చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, లక్షల కోట్ల రూపాయలు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఇతర ప్రాజెక్టుల మీద పెట్టిన ఖర్చు గురించి దృష్టి పెడుతుందని, అందులోని లోపాలను, దొంగతనాన్ని భవిష్యత్తులో సమావేశంలో ఎక్కడ నిజాలను వెలికి తీస్తుందో అని గమనించి, బిఆర్ఎస్ వారు భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సమావేశం సాధారణంగా నెలకు కనీసం ఒకటి రెండు మార్లు నిర్వహించాలని ఉన్నా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 3 నెలలకు 6 నెలలకోసారి సమావేశాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఖచ్చితంగా గత ప్రభుత్వం లో %ూా.ూా.జ% వ్యవహరించిన తీరును తెలుసుకుని, రాజ్యాంగం లో పొందుపరిచిన నియమాలకు అనుకూలంగా చట్ట సభల్లో %ూా.ూా.జ% ఎలాంటి పాత్ర పోషించాలో ఆ పాత్ర మేము పోషిస్తామని ఆయన స్పష్టం చేశారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందించిన రిపోర్ట్ తీసుకుని దానిని కూలంకుషంగా చర్చించి, అధికారుల సమక్షంలో వివరణ తీసుకొంటామని, రాజ్యంగ స్పూర్తికి లోబడి నియమ నిబంధనలు ప్రకారం లెక్కలు తేల్చి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పైన ఉందని అందుకే ప్రతి నెల రెండుసార్లు లేదా ఒకసారి అయినా సమావేశం నిర్వహించాలని చైర్మన్ కి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.